RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 483 ఆదివారం 06 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



# బ్లేమ్ గేమ్

## ఈ ఫార్ములా ఈ రేసు కుంభకోణం

### కేటీఆర్-అరవింద్ కుమార్‌ల మధ్య చిక్కుముడి

### ఒకరిపై ఒకరు ఆరోపణలు

### హెచ్ఎండీఏ నిధుల మళ్లింపుపై ఏసీబీ విచారణ

### సందిగ్ధంలో కేసు... నిజం ఎవరి వైపు?

**హెచ్ఎండీఏ ఖాతా నుంచి ?55 కోట్ల నిధుల మళ్లింపుపై దర్యాప్తు జరుగుతోంది. ఫార్ములా ఈ రేసు కోసం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా 45.71 కోట్లను బ్రిటిష్ పౌండ్ల రూపంలో చెల్లించినట్లు అరవింద్ కుమార్ వెల్లడించారు.కేటీఆర్, అరవింద్ కుమార్‌ల మధ్య జరుగుతున్న ఈ "బ్లేమ్ గేమ్"తో ఫార్ములా ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదంతా కేటీఆర్ ఆదేశాల మేరకే జరిగిందా? లేక కేటీఆర్ చెబుతున్నట్లు ఇది అరవింద్ కుమార్ స్వంత నిర్ణయమా? ఏసీబీ దర్యాప్తు ఈ ఆర్థిక లావాదేవీల వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసి, బాధ్యులను గుర్తించాల్సి ఉంది.**

హైదరాబాద్: హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారం పెద్ద వివాదంగా మారింది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి నిబంధనలకు విరుద్ధంగా 55 కోట్ల నిధులు మళ్లించారన్న ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు చేస్తోంది.
దర్యాప్తు పురోగతి: కేటీఆర్ వాంగ్మూలం, అరవింద్ కుమార్‌పై విచారణఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ వాంగ్మూలాన్ని ఏసీబీ ఇప్పటికే నమోదు చేసింది. ఆయన స్టేట్‌మెంట్ ఆధారంగా, అప్పటి హెచ్ఎండీఏ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ విచారిస్తోంది. అరవింద్ కుమార్‌ను ఏసీబీ అధికారులు ఆరు గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు.
అరవింద్ కుమార్‌పై ఆరోపణలు: నిధుల మళ్లింపులో కీలక పాత్ర ఫార్ములా ఈ రేసు కోసం నిధుల బదిలీలో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ అనుమానిస్తోంది. క్యాబినెట్ అనుమతి లేకుండానే ఆయన నిధులను మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి.
ఈ కేసులో కేటీఆర్, అరవింద్ కుమార్ ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. లి అరవింద్ కుమార్ వాదన: కేటీఆర్ నేరుగా

మిగతా 2లో

### నాసిరకం హెల్మెట్లపై కేంద్రం

# కీలక నిర్ణయం

**తయారు చేసే సంస్థలు, అమ్మేవారిపై కఠిన చర్యలు**

**9 తయారీ సంస్థల లైసెన్సులు రద్దు**

**రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు**



2

బైక్ హెల్మెట్లపై రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. సరైన ప్రమాణాలు పాటించకుండా నాసిరకం హెల్మెట్లను తయారు చేసే సంస్థలు, అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఆమోదం పొందిన హెల్మెట్లనే వాడాలని వినియోగదారుల మంత్రిత్వ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్? ప్రజలను కోరింది. సర్టిఫికేషన్ లేకుండా హెల్మెట్ల ఉత్పత్తి, విక్రయం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.



## జడ్జీలకు హైకోర్టు దిశానిర్దేశం

**సోషల్ మీడియా పోస్టుల కేసుల్లో కీలక ఆదేశాలు**

**సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించని వైనంపై హైకోర్టు ఆగ్రహం**

**ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్‌లు వద్దు**


2

## అమరావతికి కేంద్రం గ్రాంటుగా15 వేల కోట్ల అప్పు



2

అమరావతికి కేంద్రం 15 వేల కోట్ల అప్పు, గ్రాంటుగా న్యూ ఢిల్లీ : రాష్టంలో చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రాజధాని అమరావతి విషయంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇదే క్రమంలో రాజధాని నిర్మాణ పనులకు ఊతమిచ్చేందుకు వీలుగా ఇప్పటికే ప్రపంచ బ్యాంక్ తో పాటు పలు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి ఏపీ ప్రభుత్వం తీసుకునే అప్పులకు గ్యారంటీగా



## కూల్చివేతకు ఓ పద్ధతుంది

**హైడ్రాపై మరోసారి హైకోర్టు సీరియస్**

**నోటీసులు ఇవ్వకుండా హైడ్రా జోక్యం**

**సర్వే నిర్వహించకుండా హైడ్రా కూల్చివేతపై పిటిషన్ దాఖలు**

2

ఎఫ్‌టీఎల్‌లో అక్రమనిర్మాణాలనూ కూల్చివేయడానికి ఓ పద్ధతి ఉందని, చెరువుల హద్దులు, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లు నిర్ధారించ కుండా హైడ్రా ఏకపక్షంగా కూల్చివేత చర్యలు చేపట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇలా నీళ్ల వస్తున్నాయని కూల్చివేస్తూ పోతే హైదరాబాద్‌లో చాలావరకు నిర్మాణాలు మొత్తం నేలమట్టం అవుతాయని పేర్కొంది.

# లైసెన్సులు రద్దు

**రాష్ట్రంలో భారీగా డ్రైవింగ్ లైసెన్సుల సస్పెన్షన్**

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రవాణా శాఖ కొరడా**

**ప్రగతి నివేదికలో పలు అంశాల వెల్లడి**



హైదరాబాద్: ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తూ వాహనాలను నిర్లక్ష్యంగా నడుపుతున్న వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నట్లుగా రవాణా శాఖ పేర్కొంది. 2023 డిసెంబరు నుంచి 2025 జూన్ వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 18,973 డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లుగా వెల్లడించింది. మద్యం సేవించి లేదా మాదక ద్రవ్యాలు తీసుకుని, అతి వేగంతో డ్రైవింగ్ చేయడం లాంటి తీవ్ర ఉల్లంఘనలు ఇందులో ఉన్నట్లుగా పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రగతి నివేదికలో పలు అంశాలను వెల్లడించింది. ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాల) పాలసీతో పరిమితి లేకుండా 100 శాతం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి మినహాయింపు.
2024 నవంబరు 16వ తేదీ నుంచి 2025 జూన్ 30వ తేదీ వరకు 49,633 ఎలక్ట్రిక్‌వెహికల్స్‌కు(ఈవీలకు) రూ.369.27 కోట్ల రోడ్? ట్యాక్స్? మినహాయింపును ఇచ్చినట్లుగా ప్రగతి నివేదికలో పేర్కొంది.డ్రైవింగ్ స్కిల్‌ను పరీక్షించేందుకు 25 బైక్‌ల ట్రాక్‌లు, 27 ఫోర్ వీలర్, 5 భారీ వాహనాల ట్రాక్‌లను అధునాతన టెక్నాలజీతో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లుగా మార్పు చేసేందుకు నిర్ణయం'వాహన్' అప్లికేషన్‌ను ఇతర రాష్ట్రాల మాదిరిగా అమలు చేయడంఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి ఈ డిజిటల్ సేవల ప్రారంభం వాహన ఉద్గారాలను పర్యవేక్షించేందుకు కాలుష్య టెస్టింగ్ సెంటర్లను(పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్లు)

మిగతా 2లో

# బెల్లంపల్లి రోడ్లకు మహర్దశ

### దశాబ్దాల తర్వాత రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

### రూ. 10.10 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం!

### కీలక మార్గాల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణం

### ప్రజల సహకారం అనివార్యం

అదిలాబాద్, జూలై 5: బెల్లంపల్లి మున్సిపాలిటీలో నగరబాట పథకం కింద వైఎస్సార్ ప్రభుత్వం రోడ్లు నిర్మించిన తర్వాత, దశాబ్దాల పాటు రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనూ రోడ్ల దుస్థితి అలాగే ఉండిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవతో మున్సిపల్ రహదారుల అభివృద్ధికి రూ. 10.10 కోట్లతో నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు ఇటీవల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. బెల్లంపల్లిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.
పట్టణ ప్రజల సౌకర్యార్థం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 4 ప్రధాన రోడ్ల వెడల్పు, కొత్త



రోడ్ల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో 2 సీసీ రోడ్లు, 2 బీటీ రోడ్లు ఉన్నాయి. టీయూఎఫ్ఐడీసీ

మిగతా 2లో

# ఉగ్రమూలాలపై దర్యాప్తు

**అబూబకర్ సిద్ధికి ఇంట్లో పార్శిల్ బాంబు స్వాధీనం**

**మందుగుండు సామగ్రి, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు గుర్తింపు**



2

ఉగ్ర మూలాల కదలికలపై పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది. అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీ ఇళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అబూబకర్ సిద్ధికి ఇంట్లో పార్శిల్ బాంబును స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ చిరునామాతో పార్శిల్ చేసి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు

## బెల్లంపల్లి రోడ్లకు మహర్దశ:

నిధుల కింద రూ. 10.10 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

**ప్రాజెక్టు వివరాలు:** సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి కాంటా చౌరస్తా వరకు: 2 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డును 66 అడుగులకు విస్తరిస్తున్నారు. దీనికి రూ. 6.70 కోట్లు కేటాయించారు.పాత జీఎం ఆఫీస్ మహాత్మాగాంధీ చౌరస్తా నుంచి పోచమ్మ గుడి వరకు: 1 కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం 15 అడుగుల రోడ్డును 30 అడుగుల వరకు వెడల్పు చేస్తున్నారు. ఈ పనికి రూ. 2 కోట్లు కేటాయించారు.కాంటా చౌరస్తా నుంచి కూరగాయల మార్కెట్, బెల్లంపల్లి బస్తి మీదుగా పోచమ్మ దేవాలయం ప్రధాన రహదారి వరకు: 1 కిలోమీటర్ సీసీ రోడ్డును నిర్మించనున్నారు. ప్రస్తుతం 15 అడుగుల రోడ్డును 30 అడుగులకు వెడల్పు చేస్తున్నారు. దీనికి రూ. 80 లక్షలు కేటాయించారు.పాత బస్టాండ్ నుంచి శిశు మందిర్ స్కూల్ మీదుగా షంషీర్ నగర్ వరకు: 700 మీటర్ల సీసీ రోడ్డును నిర్మించనున్నారు. ప్రస్తుతం 15 అడుగుల రోడ్డును 30 అడుగుల వరకు వెడల్పు చేస్తున్నారు. ఈ పనికి రూ. 60 లక్షలు కేటాయించారు.కొత్తగా చేపట్టనున్న విశాలమైన రహదారుల నిర్మాణానికి ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ఇరుకు రోడ్లు విశాలంగా మారితే బెల్లంపల్లి పట్టణ ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని నొక్కి చెప్పారు. రోడ్లకు అడ్డంగా ఉన్న సింగరేణి విద్యుత్ స్తంభాలు, ప్రహరీలు, ప్రభుత్వ విద్యుత్ స్తంభాలు, పెరిగిన చెట్ల తొలగింపునకు సంబంధిత శాఖలకు ఇప్పటికే లేఖలు రాసినట్లు కమిషనర్ తెలిపారు. శంకుస్థాపన జరిగిన ఈ రహదారుల నిర్మాణ పనులు శీఘ్రగతిన చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

## భారీగా డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు

కేంద్రీకృత ఐటీ ఆధారిత వ్యవస్థతో అనుసంధానానికి నిర్ణయంరాష్ట్రానికి చెందిన వెహికల్స్‌కు రిజిస్ట్రేషన్ కోడ్ 'టీఎస్'ను 2024 మార్చి 15 నుంచి 'టీజీ'గా మార్పు చేసినట్లుగా నివేదిక పేర్కొంది. ఈ ఏడాది జూన్ 30 నాటికి 13.05 లక్షల వాహనాలు 'టీజీ' కోడ్‌తో మార్పు మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయా కొన్ని నెలలుగా ఆ బకాయిలు చెల్లించడం లేదా అయితే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అయ్యే అవకాశాలున్నాయి. ఈ మేరకు నిర్దిష్ట గడువు తేదీలోగా ట్రాఫిక్? చలాన్?లు చెల్లించని వారి నుంచి ఫైన్?ల రికవరీని వేగవంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో కొన్నాళ్ల కిందట భారత ప్రభుత్వం ట్రాఫిక్? ఉల్లంఘించే వాహనదారులకు జరిమానాలను అనేక రెట్లు పెంచింది. అలాగే రోడ్డు భద్రతా నిబంధనలు పాటించనటువంటి డ్రైవర్లను శిక్షించేందుకు పలు చర్యలను కూడా ప్రతిపాదించింది. తాజా ముసాయిదా రూల్స్ ప్రకారం వాహన యజమానికి ఫైన్ విధిస్తే, అతడు మూడు నెలల్లోగా ట్రాఫిక్ ఈ చలాన్‌ను చెల్లించాల్సి ఉంటుంది. లేనట్లయితే అతడి లైసెన్స్‌ను రద్దు చేస్తారు. దీంతోపాటు ఒక ఆర్థిక సంవత్సరంలో రెడ్ సిగ్నల్‌ను దాటడం లేదా ప్రమాదకర రీతిలో డ్రైవింగ్ చేసినందుకు మూడు చలాన్లు పడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ కనీసం మూడు నెలల పాటు సస్పెండ్ చేసే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు రవాణా శాఖ నియమాలను పాటించాలి. ట్రాఫిక్ ఉల్లంఘనలకు వరుసగా పాల్పడితే లైసెన్స్ కూడా రద్దయ్యే అవకాశం ఉంది. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్? ధరించడం తప్పనిసరి.

## జడ్జీలకు హైకోర్టు దిశానిర్దేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని న్యాయమూర్తులకు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన కేసుల్లో లిసుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలనులి కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ రాష్ట్రంలోని జడ్జీలందరికీ ఒక లిసర్క్యులర్ జారీ చేశారు.

**సుప్రీం ఆదేశాల ఉల్లంఘనపై హైకోర్టు అసంతృప్తి**

సోషల్ మీడియాలో వ్యక్తుల అభిప్రాయాలు, ప్రసంగాలు, రచనలు, కళాత్మక వ్యక్తీకరణలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నమోదవుతున్న కేసుల విషయంలో లిన్యాయమూర్తులు సుప్రీంకోర్టు తీర్పులను సరిగా అమలు చేయడం లేదనిలి హైకోర్టు గుర్తించింది. ఈ ధోరణి పట్ల హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

**"అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్" తీర్పు కీలకం**

ఈ సందర్భంలో, "అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్"లి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పును హైకోర్టు ప్రస్తావించింది. ఈ తీర్పును కచ్చితంగా అనుసరించాలని ఆదేశించింది. ముఖ్యంగా, లిప్రాథమిక విచారణ లేకుండా ప్రసంగాలు, రచనలు, లేదా కళాత్మక వ్యక్తీకరణలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దనిలి హైకోర్టు స్పష్టం చేసింది. వ్యక్తుల భావ స్వేచ్ఛను పరిరక్షించడంలో ఈ ఆదేశం కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ఏదైనా కేసులో నిందితులను రిమాండ్‌కు ఆదేశించే ముందు పోలీసులు చట్టాన్ని సరిగ్గా పాటించారా లేదాలి అనేది మెజిస్ట్రేట్‌లు క్షుణ్ణంగా పరిశీలించాలని హైకోర్టు సూచించింది.

## 'బ్లేమ్ గేవమ్

వాట్సాప్ ద్వారా ఆదేశాలు ఇవ్వడం వల్లే తాను నిధులు విడుదల చేశానని అరవింద్ కుమార్ తెలిపారు. ఆర్థిక నిబంధనలను పాటించాలని తాను కేటీఆర్‌కు చెప్పినప్పటికీ, కంపెనీకి వెంటనే నిధులు విడుదల చేయాలని, మిగిలిన విషయాలు చూసుకుంటానని కేటీఆర్ అన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తనకు వ్యక్తిగత లాభం లేదని ఆయన వెల్లడించారు.

కేటీఆర్ వాదన: మరోవైపు, కేటీఆర్ ఈ కేసును "లొట్టపీస్ కేసు"గా కొట్టిపారేసినట్లు తెలుస్తోంది, దీనిలో అరవింద్ కుమార్ ప్రమేయం లేదా నిర్ణయం ఉందని పరోక్షంగా సూచించారు.

## నాసిరకం హెల్మెట్లపై కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ: దేశంలో 21 కోట్ల ద్విచక్ర వాహనాలు ఉన్నందున వాహనదారుల భద్రతే ముఖ్యమని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల విభాగం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వెల్లడించాయి. మోటార్, వాహనాల చట్టం-1998 ప్రకారం హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించాయి. నాసిరకం హెల్మెట్ల తయారీ బైకర్ల భద్రతపై ఆందోళన కలిగిస్తోందని తెలిపాయి. రహదారుల పక్కన నాసిరకం హెల్మెట్లను అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. రోడ్డు ప్రమాదాల్లో బీఐఎస్ సర్టిఫైడ్ లేని హెల్మెట్ల వల్లే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని కేంద్రం తెలిపింది.2025 జూన్ నాటికి 176 తయారీ సంస్థలు ఐఎస్ఐ సర్టిఫికెట్ పొందాయని చెప్పింది. ప్రమణాలు పాటించేలా చూసేందుకు నిరంతరం పరిశ్రమలు, దుకాణాల్లో తనిఖీలు చేపడుతుందని వివరించింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 500 హెల్మెట్ శాంపిళ్లను టెస్ట్ చేశామని, 30కి పైగా తనిఖీలు, సీజ్ ఆపరేషన్లు చేపట్టామని వెల్లడించింది. ఒక్క ఢిల్లీలోనే 2,500 నాసిరకం హెల్మెట్లను సీజ్ చేశామని, 9 తయారీ సంస్థల లైసెన్సులు రద్దు చేశామని తెలిపింది.అంతకుముందు నాసిరకం హెల్మెట్లపై దృష్టి సారించేలా దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు కూడా లేఖలు రాసింది వినియోగదారుల మంత్రిత్వ శాఖ. నాసిరకం హెల్మెట్లు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇందులో జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖలు కలిసి పనిచేయాలని అధికారులు వీరికి సహకరించాలని చెప్పింది.ఇటీవలె కొత్త స్కూటర్ లేదా బైక్ కొనుగోలు చేసినవారికి డీలర్ రెండు హెల్మెట్‌లను అందించేలా నిబంధనలు రూపొందించింది కేంద్రం. కొత్తగా అమ్మకానికి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనంతో రెండు సర్టిఫికేట్ పొందిన హెల్మెట్‌లను ఇవ్వడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, భారతదేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాద గణాంకాలను దృష్ట్యా ఈ చర్య తప్పనిసరని అన్నారు.

# మూడేళ్లలో అమరావతి తొలిదశ నిర్మాణం పూర్తి

ఇచ్చింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పీని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతిచ్చింది. అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ఆమోదం తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవాటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన వీటి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి ముఖ్యమంత్రి అనుమతులిచ్చారు. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇందుకు అవసరమయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. ఈ క్రమంలో రెండు సంవత్సరాల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు సీఎం అనుమతులు జారీ చేశారు. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు కేటాయించారు. అదేవిధంగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదించింది.ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్ఐబీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు కేటాయించారు. కిమ్స్ ఆసుపత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం లభించింది.గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకు మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని తేల్చి చెప్పారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ఉగ్రమూలాలపై దర్యాప్తు

రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్ర మూలాల కదలికలపై పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది. అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీ ఇళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అబూబకర్ సిద్ధికి ఇంట్లో పార్శిల్ బాంబును స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ చిరునామాతో పార్శిల్ చేసి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. మందుగుండు సామగ్రి, పాస్‌పోర్టులు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులకు ఇతర దేశాలతో సంబంధాలున్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వారి ఇళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కొందరు అనుమానితులను జిల్లా పోలీసు అధికారులు ప్రశ్నించారు. అలాగే అనుమానితులు ఎవరూ ఆ ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉగ్రవాదులతో పరిచయాలు ఉన్న వారిని పోలీసులు రహస్యంగా ప్రశ్నిస్తున్నారు. వారి పాస్ పోర్టులు, బ్యాంకు పుస్తకాల పైన ఆరా తీస్తున్నారు. వారికి ఆర్థిక మూలాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే దానిపైన పోలీస్ శాఖ నిఘా పెట్టింది. మరోసారి ఉగ్రవాదుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో ఉగ్రవాదుల భార్యలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. వారితో సంబంధాలు ఉన్న వారి పైన పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

# అమరావతికి కేంద్రం గ్రాంటుగా15 వేల కోట్ల అప్పు

ఉండేందుకు కేంద్రం ఇప్పటికే అంగీకరించింది. ఈ మేరకు ఇప్పటికే ఆయా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు కూడా అంగీకరించాయి. అయితే ఇప్పుడు కేంద్రం రాష్టానికి మరో బిగ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో కేంద్ర బడ్జెట్ లో 15 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అనంతరం ఈ మొత్తాన్ని ప్రపంచ బ్యాంక్ తో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునేందుకు కేంద్రం హామీగా ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఆ తర్వాత ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులు అమరావతి రాజధానికి వచ్చి పనులు పరిశీలించి వెళ్లారు. అనంతరం ఈ రెండు బ్యాంకులు వేర్వేరుగా ఈ మొత్తం విడతల వారీగా కేటాయించేందుకు అంగీకారం తెలిపాయి. అయితే అసలే అప్పులతో సతమతం అవుతున్న ఆంధ్రప్రదేశ్ కు ఈ రుణాలు తిరిగి చెల్లించడం కూడా సమస్యగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించింది. దీంతో వీటిని గ్రాంట్ గా మార్చాలంటూ కోరింది. దీని పై అధికారులతో చర్చించిన కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు 15 వేల కోట్ల ఉమ్మడి రుణాన్ని గ్రాంట్ గా మార్చేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని బయటి నుంచి సాయం తీసుకునే ప్రాజెక్టుల కేటగిరీలో ఉంచి గ్రాంట్ గా మార్చబోతున్నట్లు సమాచారం. అదే జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మేరకు భారీ ఊరట లభించబోతోంది. ఇప్పటికే అమరావతి నిర్మాణం కోసం రూ.71 వేల కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. భవిష్యత్తులో ఈ మొత్తం లక్ష కోట్లు కూడా దాటిపోయే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో అందులో 15 వేల కోట్లు రుణం నుంచి గ్రాంటుగా మారితే ఆ మేరకు ఉపశమనం లభించడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే ఈ మేర భవిష్యత్తులో రుణాలు తీసుకునేందుకు కూడా అవకాశం లభించనుంది.

# 'అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఓ పద్ధతుంది'

హైదరాబాద్: ఎఫ్‌టీఎల్‌లో అక్రమనిర్మాణాలనూ కూల్చివేయడానికి ఓ పద్ధతి ఉందని, చెరువుల హద్దులు, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లు నిర్ధారించకుండా హైడ్రా ఏకపక్షంగా కూల్చివేత చర్యలు చేపట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇలా నీళ్లు వస్తున్నాయని కూల్చివేస్తూ పోతే హైదరాబాద్?లో చాలావరకు నిర్మాణాలు మొత్తం నేలమట్టం అవుతాయని పేర్కొంది. ఎఫ్‌టీఎల్‌ను కూడా ఇష్టానుసారంగా నిర్ధారించవద్దని సూచించింది.తనకు తానుగా అక్రమ నిర్మాణమని నిర్ధారించి కూల్చివేయడం సరికాదంది. తాజాగా సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించకుండా ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, సర్వే నిర్వహించకుండా అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా కూల్చివేత చర్యలు చేపట్టింది. దీనిని సవాలు చేస్తూ ఎస్ఐఈటీ మారుతి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరో ఆరుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై జస్టిస్ సి.వి భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. అలాగే పిటిషనర్ తరఫు న్యాయవాది ఎం.వి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా జోక్యం చేసుకుంటోందని తెలిపారు. హైడ్రా తరఫు న్యాయవాది కౌటూరి పవన్?కుమార్? వాదనలు వినిపించారు. శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట సర్వే నం 12,13 అల్లాపూర్? సర్వే నం.31లో పిటిషనర్లతో పాటు దాని ప్రభావం ఉన్న అందరికీ నోటీసులు జారీ చేసి సర్వే నిర్వహించాలంటూ మార్చిలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఈ ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని పిటిషనర్లు ఈ సర్వే నంబర్లలోని బోర్ల నుంచి కలుషిత నీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నారన్నారు. వర్షాకాలం వస్తున్నందున చెరువులను పునరుద్ధరించాల్సి ఉందని లేదంటే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతాయన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, ఇవన్నీ అక్రమ నిర్మాణాలైనా తొలగించడానికి ఓ విధానం ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం యథాతథస్థితి కొనసాగించాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రాంతంలోని బోర్ల నుంచి పిటిషనర్లు నీటిని తరలిస్తుంటే ఆ వాహనాలను సీజ్? చేయాలని, వాటిని విడుదల చేయరాదని ఆదేశించారు. గుట్టలబేగంపేటలోని ఉన్న సర్వే నం.12,13, అల్లాపూర్? సర్వే నం.31కి సంబంధించి డాక్యుమెంట్లను పిటిషనర్లు సమర్పించారు. అక్కడ అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాత వివాదం లేని పక్షంలో చెరువు పునరుద్ధరణ పనులకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని హైడ్రాకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సర్వే నంబర్లలో యథాతథస్థితిని కొనసాగించాలంటూ విచారణను ఈనెల 17కు వాయిదా వేశారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



-మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 05 జులై :ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో సిఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగం ఉంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి,రాష్ట్ర నాయకులు పాశం రాజేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,సీనియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి, మామిడి నరేష్, మామిడి రాజు, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్,తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలి



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ నియోజకవర్గం : జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే%ఔ% బిఆర్ఎస్,పార్టీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది వెళ్లిన వారిలో పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు బి. రెడ్డి ఇన్నారెడ్డి, నాయకులు కాశెట్టి భాగయ్య,రాళ్ల బండి పరిపూర్ణం,ఉట్కూరి అమర్ గౌడ్,నీరటి ఎల్లయ్య,బుడిగే శ్రీను గౌడ్,పొన్నం బాలయ్య, ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా తాడెం రంజిత కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఎమ్మెల్యే తొందరగా కోలుకొని నియోజకవర్గ అభివృద్ధి పనులలో పాల్గొనాలని ఆ దేవున్ని కోరుకుంటున్నానని అన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని.....





మనప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా :ఉమ్మడి మంగళం పంచాయతీలో 4వ రోజు కొనసాగుతున్న సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని.ముందుగా మంగళం పంచాయతీకి విచ్చేసినఎమ్మెల్యే ఘనస్వాగతం పలికిన మహిళలు ,నాయకులు, కార్యకర్తలు.పంచాయతీలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు మరియు తిరుపతి రూరల్ మండలంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంచుతూ వివరించిన ఎమ్మెల్యే.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పంచాయతీలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ప్రజలకు తెలియాజేశారు.చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటిని నెరవేస్తున్నామని ప్రజలకు తెలిపారు.రామచంద్రనగర్ లో రేషన్ సమస్య ఎక్కువగా ఉంది... మహిళలు సమస్య ను నా దృష్టికి తెచ్చారు: ఎమ్మెల్యే అసంపూర్తిగా ఉన్న గుడిని పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరిన మహిళలు.చెన్నయగుంట చెరువును అభివృద్ధి చేస్తానని స్థానికులకు తెలిపిన ఎమ్మెల్యే విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశగా ముందుగు వెళ్తున్నది అని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ... మహిళా ఉద్యోగి మృతి





మనప్రజాప్రతినిధి //రేణిగుంట మండలం: ఇటీవల కాలంలో డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల చాలామంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయి వారి యొక్క కుటుంబాలు రోడ్డున పడవలసి వస్తుంది అందులో భాగంగానే ఈరోజు జరిగిన ఈ సంఘటన నిదర్శనం అందరూ డ్రైవర్లు కాదు కొంతమంది డ్రైవర్లు మితిమీరిన వేగం సమయపాలన పాటించకపోవడం ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయని అటు ప్రయాణికులు ఇటు ప్రజలు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు.. డ్రైవర్ అంటే దేవుడితో సమానమని ఆయన చేతులలో ప్రయాణించేటప్పుడు కొన్ని ప్రాణాలు ఉంటాయని ఆ ప్రాణాలు వెనుక కొన్ని కుటుంబాలు ఉంటాయని అది గుర్తిరిగి సక్రమంగా డ్రైవింగ్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరగబోవు అని అక్కడున్న ప్రజలందరూ కూడా వాపోయారు.అమరరాజ బస్ ఏక్సిడెంట్ రేణిగుంట నారాయణ కాలేజ్ ఆపోసిట్ ఆగివున్న లారీని ఢీ కొట్టిన బస్సు ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి ఒక మహిళ ఉద్యోగి మృతి..క్షతగాత్రులకు అమర హాస్పిల్స్ లో మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

# సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 05 :పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బలి చేస్తుందని, అందుకని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం, రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం కోసం నూతన మార్కెట్ విధానాన్ని అమలు చేయడం కోసం తీవ్రమైన కృషి జరుపుతుందని వీటిని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈనెల తొమ్మిదిన(09-07-2025) దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని దీనిని జయప్రదం చేయడం కోసం కార్మిక వర్గం రైతాంగం సమ్మెలో పాల్గొనాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పి ఎస్ సి డబ్ల్యు యు) కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి సింగరేణిలో సమ్మె పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడున్నర శతాబ్దల లో కేంద్రంలో పాలకవర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారని అధికార పార్టీలకు పూర్తి మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జువా పార్టీల సహకారంతో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం మతోన్మాద పాలకులు ఈ నాలుగు కోడ్స్ ను ప్రభుత్వం అనుసరించే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని ప్రభుత్వాన్నికోరారు . మన ముందు తరాల వారు అనేక త్యాగాలు చేసి రక్తం చిందించిన ఫలితంగా అనేక హక్కులు సాధించుకున్నాం ఈ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం నెలకు రూ" 26000 గా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ కార్మికులకు 9000 ఇవ్వాలని, అసంఘటిత కార్మికులు మరియు వ్యవసాయ కార్మికులతో అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, కనకయ్య, జి శ్రీను, వై సుందర్ రావు, కే ఆనందరావు, బి వెంకటేశ్వర్లు, కే శ్రీను, ఎస్.కె అప్రోచ్, ఈ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# పుట్టిన కొడుకుకు మాజీ సీఎం కెసిఆర్ పేరు పెట్టిన అభిమాని..





మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక:బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై ఉన్న అభిమానంతో తనకు పుట్టిన కొడుకుకు కెసిఆర్ పేరు పెట్టిన ఎల్లుపేట గ్రామానికి చేసిన చిరంజీవి. వివరాల్లోకి వెళితే టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామానికి చెందిన జక్కుల చిరంజీవి చిత్ర దంపతులకు 5గురు సంతానం. ముగ్గురు ఆడ పిల్లలు ఇద్దరు కొడుకులు. అయితే ఐదవ సంతానంలో కొడుకుకు పుడితే కెసిఆర్ పేరు పెట్టుకోవాలని అనుకున్నాడు. అనుకున్న విదంగానే మే నెల 21తేదీన కొడుకు పుట్టాడు. దింతో ఆ కొడుకుకు జక్కుల కెసిఆర్ అని పేరు పెట్టాడు. తను అనుకున్న విదంగా కొడుకుకు కెసిఆర్ పేరు పెట్టి కెసిఆర్ పై ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నాడు. శనివారం చిరంజీవి జక్కుల కెసిఆర్ అనే పేరుతో బర్త్ సర్టిఫికెట్ తీసుకొని తన ఆనందాన్ని మీడియాతో పంచుకున్నాడు. అతని వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జక్కుల ప్రభాకర్ ఉన్నాడు.

# అంగన్వాడి ఆయాలకు ప్రీ స్కూల్ ట్రైనింగ్

మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం, ఆకునూరు గ్రామంలోని, అంగన్వాడీ సెక్టార్లో ఆయలకు ప్రీస్కూల్ మీద.ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది.ఆటపాటల ద్వారా పిల్లలకు ఏ విధంగా విద్యను అందించాలో ప్రీస్కూల్ ట్రైనింగ్ ద్వారా ఆయ,లకు నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి,సూపర్వైజర్ పావని, రిలయన్స్ ఫౌండేషన్ క్రైస్త్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, పాల్గొనడం




జరిగినది. ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సంబంధించిన అన్ని విభాగాలలో ఆయా లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినదని గ్రామంలోని ప్రజలు అంగన్వాడి కేంద్రాలను తమ పిల్లల గురించి ఉపయోగించుకోవాలని, అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# మేకలు కడగడానికి వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా ( టేక్మాల్ మండల్ ) :ఓ వ్యక్తి చెరువులో మునిగి మృతి చెందిన ఈ ఘటన మండల కేంద్రమైన టేక్మాల్ లో స్థానిక వివరాల ప్రకారం టేక్మాల్ గ్రామానికి చెందిన బాజా విఠల్ వయసు (35) వ్యవసాయంతో పాటు కూలి పనులు చేసుకుంటూ అలాగే మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామ శివారులోని గల చిన్న చెరువులో మేకలు కడిగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. గజ ఈతగల్ల సహాయంతో మృతదేహాన్ని వెతికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.



# పూలే దంపతుల చిత్రపటాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలి

**-బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):శ్రీమతి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటాల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి విద్యను అందించాలని విద్య లేకపోవడం వల్లనే సమాజం వెనుక పడిపోయిందని 19వ శతాబ్దాలలో గుర్తించిన పూలే దంపతులు మురికి వాడల్లోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యంగా జనాభాలో సగభాగమైన మహిళలకు విద్యను అందించడంలో పూలే దంపతులు పోషించిన పాత్ర అద్వితీయమైనదని నాటి చాందసవాదులు మహిళలకు విద్యలు అందించడం నేరంగా పరిగణించి పూలే దంపతులను తీవ్ర అవమానాలకు గురి చేసినప్పటికీ వెనకడుగు వేయకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు విద్యలు అందించడంలో వితంతు పునర్వివాహం చేయడంలో వారు చూపిన సాహసం మహోన్నతమైనదని అలాంటి వారి చిత్రపటాల అన్ని ప్రభుత్వాల కార్యాలయాల్లో ముఖ్యంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం ద్వారా వారిని గౌరవించుకున్నట్టుగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు . అగ్రవర్ణాల వారు కూడా తమ కుటుంబంలోని మహిళలకు చదువు చెప్పించేందుకు నిరాకరించి చదువుకోవడం పెద్ద నేరమని భావించి పూలే దంపతులను నిరాశ పరచడమే కాకుండా వారిని మానసికంగా శారీరకంగా అనేక అవమానాలుకు గురి చేశారని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తమ యావత్ జీవితం మహిళా విద్యాభివృద్ధి కోసమే కృషి చేసిన మహనీయుల చిత్రపటాలను స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాల తర్వాత కూడా ప్రభుత్వ కార్యాలయంలో లేకపోవడం దురదృష్ట కరమని ఇప్పటికైనా జరిగిన తప్పును తెలుసుకొని ప్రభుత్వాలు లెంపలు వేసుకుని తక్షణమే పూలే దంపతుల చిత్రపటాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రైవేటు కార్యాలయాల లోనూ పెట్టే విధంగా జీవో తేవాలని ఆయన డిమాండ్ చేశారు




# ప్రమాణస్వీకారం

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి : తేదీ 5 6 2025 శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో మొండ్రాయి తిరుమలగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిదులుగా లయన్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య ఫస్ట్ గవర్నర్ సుధాకర్ రెడ్డి సెకండ్ వైస్ గవర్నర్ హరికిషన్ రెడ్డి గవర్నర్ లక్ష్మీనరసింహ రాజేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి శారద నవీన్ కుమార్ వారి చేతుల మీదుగా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డాక్టరు గుండాల మురళీధర్ గారు మాట్లాడుతూ అనాధ వాళ్లకు ఎంతో తొడ్పడతామని అలాగే స్వేచ్ఛ భావం లేకుండా పని చేస్తామని అన్నారు వారిని శాలువా బొకేతో సన్మానించడం జరిగింది ప్రతి ఒక్కరికి ప్లాస్టిక్ బ్యాగ్స్ ఇవ్వడం ఈకార్యక్రమంలో గ్రామీణ మండల అధ్యక్షులు బి మహేందర్ జె రామచంద్ర గౌడ్ సిహెచ్ సోమనారాయణ బేతు ప్రవీణ్ లోడే సోమేశ్

# రోడ్లపాలవుతున్న బ్రతుకులు

**-డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇండ్ల కూల్చివేతను ఆపాలి**

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**






మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల : జనగామ నియోజకవర్గ చేర్యాల పట్టణ కేంద్రంలో జనగామ-సిద్ధిపేట రాజీవ్ రహదారికి ఇరువైపులా చేర్యాల పట్టణంలోని మున్సిపాలిటీకి సంబంధించిన అదనపు డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇండ్ల కూల్చివేతను వెంటనే ఆపివేసి ఒకే డ్రైనేజీ గుండా మురికి నీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావోద్వేగాల పునాదుల మీద నిర్మితమైన ఏ నిర్మాణమైన అభివృద్ధి పేరిట నేలమట్టం చేస్తూ సామాన్య ప్రజల కన్నీటికి కారణం అవుతుందని, ప్రభుత్వం ఒక మనిషి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, ఉండటానికి ఇల్లు సరిపోతుంది అంటారు కానీ ఇవన్నీ ఉండాలంటే బ్రతకడానికి, భవిష్యత్ పై భరోసాగా ఉండానికి ఉన్నదాంట్లో కలిగిన కాడికి రోడ్డుపై ఇండ్లు కట్టుకొని జీవనాధారం వెళ్లదీస్తుంటే రోడ్డు వెడల్పు పేరుతో వాటిని నామరూప లేకుండా చేసే ప్రక్రియ చేర్యాలలో మొదలైంది. చాలామంది ప్రజలు ఇంతకు మునుపే రోడ్ వెడల్పు పేరుతో ఇండ్లను, షాపులు పెట్టుకుని జీవిస్తున్న అనేకమంది రోడ్ పాలుచేసింది. ఇప్పుడు మరింత రోడ్డు వెడల్పు అదనపు డ్రైనేజీ పేరుతో మరోసారి రోడ్డు పక్కన ఉన్న ఇండ్లను, షాపులను నేలమట్టం చేయడానికి యంత్రాంగం రెడీ అవుతుంది. చాలామంది ఇల్లు కోల్పోతున్న వారిలో స్థోమతను బట్టి తనకున్న దాంట్లో బ్రతకడానికి నిర్మించుకున్న ఇండ్లే, ఊర్లో ఉన్న ఎంతో కొంత భూములు, ఉండే ఇల్లులు, ఇంటి జాగలు అమ్మి చేర్యాల పట్టణంలో అయితే బ్రతకడానికి వీలుంటుందనే ఉద్దేశంతో ఇక్కడ పాట్లు కొని నిర్మించున్నవే, కానీ ఇప్పుడు రోడ్డు వెడల్పు పేరుతో చాలామంది బ్రతుకులు రోడ్డు పాలవుతున్నాయి. ఇల్లు కోల్పోతున్న వారిలో ఎక్కువ శాతం మధ్యతరగతి కుటుంబీకులే, వీరిలో ఇళ్లను లేదా షాప్స్ కట్టుకోవడానికి లక్షల్లో బ్యాంకు లోన్లు, ప్రైవేట్ ఫైనాన్స్ ,తీసుకున్న వారే.. నేడు ఈ ఇళ్లను కూలగొట్టడంతో షాపుల నుండి ఆదాయం రాక ఫైనాన్స్ కట్టలేక వారి బ్రతుకులు ఎడారిగా మారే అవకాశం ఉంది.ఈ సమస్యపై వెంటనే జిల్లా కలెక్టర్, కాంట్రాక్టర్, ప్రభుత్వం స్పందించి అదనపు డ్రైనేజీ నిర్మానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చిరు వ్యాపారులు,ఇంటి యజమానులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె నర్సిరెడ్డి పాల్గొన్నారు

# వడ్డేపల్లి లో చిరుత పులి సంచారం

మనప్రజాప్రతినిధి//దౌల్తాబాద్ చేగుంట, జులై 5:సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి అటవీ ప్రాంతంలో మరోసారి చిరుత పులి సంచారం కలకలం రేపింది. గత రెండు నెలల క్రితం ఇదే ప్రదేశంలో చిరుత పులి సంచరించి రెండు కుక్కలపై దాడి చేసి చంపింది. శుక్రవారం సాయంత్రం మరోసారి వడ్డేపల్లి ప్రాంతంలో కనిపించడంతో ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇలా చిరుత పులి కనిపించిన ప్రతిసారి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగానే, చిరుత పులి జాడ కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ కెమెరాలకు చిక్కడం లేదు, మాకు ఏమి జరుగుతుందని భయాందోళనలో గ్రామస్తులు.



# ఎర్రచందనం దొంగలు

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :నాయుడుపేట పట్టణం లోని అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద నాయుడుపేట-వెంకటగిరి రహదారిపై శనివారం అటవీశాఖ అధికారులు ఒక టన్ను ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకున్నారు.వెంకటగిరి నుంచి. చెన్నైకి ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న కారు నాయుడుపేట అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద మోటర్ బైక్ను ఢీకొని నిలిసిపోయింది. ప్రమాదాన్ని గుర్తించిన అగ్నిమాపక సిబ్బంది కారు వద్దకు రావడంతో ఎర్రచందనం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. అగ్నిమాపక సిబ్బంది అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో



నాయుడుపేట అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎర్రచందనం దుంగలు గల కారును తమ కార్యాలయం వద్దకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

# ప్రమాణస్వీకారం

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి : తేదీ 5 6 2025 శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో మొండ్రాయి తిరుమలగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిదులుగా లయన్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య ఫస్ట్ గవర్నర్ సుధాకర్ రెడ్డి సెకండ్ వైస్ గవర్నర్ హరికిషన్ రెడ్డి గవర్నర్ లక్ష్మీనరసింహ రాజేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి శారద నవీన్ కుమార్







వారి చేతుల మీదుగా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డాక్టరు గుండాల మురలీధర్ గారు మాట్లాడుతూ అనాథ వాళ్లకు ఎంతో తొడ్పడతామని అలాగే స్వేచ్ఛ భావం లేకుండా పని చేస్తామని అన్నారు వారిని శాలువా బొకేతో సన్మానించడం జరిగింది ప్రతి ఒక్కరికి ప్లాస్టిక్ బ్యాగ్స్ ఇవ్వడం ఈకార్యక్రమంలో గ్రామీణ మండల అధ్యక్షులు బి మహేందర్ జె రామచంద్ర గౌడ్ సిహెచ్ సోమనారాయణ బేతు ప్రవీణ్ లోడే సోమేశ్ తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో టీవీ జర్నలిస్ట్ మృతి

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జులై, 05 :ప్రముఖ టీవీ చానల్ సిరిసిల్ల రిపోర్టర్ జి.ప్రసాద్ మృతిచెం దారు. ఈ తెల్లవారు జామున ఆయన గుండెపోటుతో చని పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిన్న అర్ధరాత్రి గుండె పోటు రావడంతో తొలుత జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం కరీం నగర్ తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచిం చారు. కరీంనగర్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం మరణించాడు. జర్నలిస్ట్ ప్రసాద్ అకాల మరణం పట్ల కేంద్రమంతి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్తో పాటు పలువురు జర్నలిస్టులు సంతాపం తెలిపారు. కాగా, మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు



**-జర్నలిస్టులు సహా పలువురి సంతాపం**

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

(గరిడేపల్లి జూలై 05 మనప్రజాప్రతినిధి న్యూస్) :కేంద్రంలో అధికారం లో వున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను, గరిడేపల్లి మండలంలో కూడా విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, షేక్ యాకుబ్ లు కార్మికులను, రైతులను అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్లో మండల టిడిపి అధ్యక్షుడు కీసర నాగయ్య అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతతత్వ ఏజెండా ను అమలు చేస్తూ,దేశ సంపదను లూటి చేస్తూ,పెట్టుబడిదారులకు లాభం జరిగే విధంగా పరిపాలన చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా, పార్లమెంట్లో తమకున్న బలంతో ఆ చట్టాలను రద్దు చేస్తూ, కార్మికులను వీధినపడేలా చేస్తున్నారని,అలాగే రైతాంగం వ్యవసాయం చేయడానికి పెట్టుబడులు పెరిగిపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎరువుల ధరలను పెంచుతూ,దానికి అనుగుణంగా ధాన్యం ధరలను పెంచక పోవటం వలన రైతులకు గిట్టుబాటు ధర రాక, పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,వీటన్నిటికీ నిరసనగా కార్మికుల, కర్షకుల, హక్కులను కాపాడాలని కోరుతూ, ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు సమ్మె చేస్తున్నారని,దానిలో మనందరం భాగస్వాములము అయి సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, బోల్లేపల్లి శ్రీనివాస్,మండల ఏఐటియూసీ అధ్యక్షులు బెజ్జం రమేష్, ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు,తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం

## ఎక్కడి చెత్త అక్కడే

**-దుర్వాసనతో కాలనీ వాసులకు ఇక్కట్లు**

**విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం**

**-సీసనల్ వ్యాధులకు ఆహ్వానం పలుకుతున్న మండల వీధులు**





మనప్రజాప్రతినిధితెలుగుదినపత్రిక //సంగారెడ్డి జిల్లా :ఝూరాసంఘం మండలం లో వీధులు భయంకరమైన దుర్వాసనతో దర్శనం ఇస్తున్నాయ్. ఎన్ని సార్లు అధికారులను వేడుకున్న లాభం లేకుండా పొఇంది ఎటుచూసిన చెత్తతో డంప్ యార్డ్ లను తలపించేవిధంగా చెత్త తో నిండిపోయి ఉంటుంది. గ్రామంలో నీ చెత్తను సేకరించి ఎం జి బి పి స్కూల్ కి దగ్గర్లో ప్రవహించే వాగుకు దగ్గర్లో డంప్ చేయడం వలన వర్షం పడినప్పుడు ఆ చెత్త నీటిలో కలిసి కలుషితమవుతుంది. మండల కేంద్రం లోహాస్టల్ వద్ద చెత్తను ను విసిరివెయడం వలన దోమలు పెరిగి పక్కనే ఉన్న హాస్టల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రభలించే అవకాశం ఉంది. పేద విద్యార్థులకు నిలయాలైన హాస్టల్లను శుభ్రపరిచి వ్యాధుల భారిన పడకుండా చూడాలని మన ప్రజాప్రతినిధి పేద విద్యార్థుల తరపున ప్రభత్వాన్ని కోరుకుంటుంది

# హుజూర్ నగర్ పట్టణంలో

## డ్రైనేజీ దుర్వాసన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

(హుజూర్ నగర్ జూలై 05 మన ప్రజాప్రతినిధి న్యూస్) :హుజూర్నగర్ లోని స్థానిక శ్రీనగర్ కాలనీ చాణిక్య ఓల్డ్ హాస్టల్ కి తూర్పు పక్కన ఉన్న బజారు లో బండారు వెంకటేశ్వర్లు అనే చావుకారి తన గృహంలో వాడుకున్న బాత్రూంలో వాడిన మురికి డ్రైనేజీ నీరు మొత్తం పదిమంది నడిచే పవిత్రమైన బాటైనటువంటి వీధిలో ఈ మురికి నీరు ప్రవహించడంతో స్థానిక మున్సిపల్ వార్డు అధికారులు



పట్టించుకోకపోవడంతో అటు మురికి నీరులో దోమలు ఈగలు వర్షాలు పడినప్పుడు అతి భయంకరమైన దుర్వాసన వెదజల్లుతూ అతి దుర్వాసనను పీల్చిన ప్రజలు వ్యాధుల పాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఉన్నారని పిల్లలు తట్టుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉన్నారని ముందు ముందు దీనిపై చర్యలు తీసుకున్నట్లయితే ఇంకా ఈ జబ్బులు రేపు వర్షాకాలంలో ఇంకా సీజన్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఇట్టి డ్రైనేజ్ వాటర్ ని డ్రైనేజీ కాలువ నిర్మాణం చేసి ఇది డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదికి రాకుండా అతి డ్రైనేజీ నీళ్లపై ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది తగిన మోతాదు బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత స్థానిక మున్సిపల్ అధికారులపై ఉన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్వారం సహకార బ్యాంకు చైర్మన్ గా పెండెం ముత్యాల గౌడ్

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి:అభివృద్ధి ప్రదాత,ప్రియతమ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాలతో,గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సహాయ సహకారాలతో,ఈరోజు గరిడేపల్లి మండలం సర్వారం సహకార బ్యాంక్ చైర్మన్ గా పెండెం ముత్యాల గౌడ్ గారు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పెండెం ముత్యాలు గౌడ్ గారు మాట్లాడుతూ తనకు ఇచ్చినటువంటి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను చేపడతానని , తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్,రమేష్,,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు సీతారాం రెడ్డి, రామంజి గౌడ్, మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్,సహకార బ్యాంక్ కమిటీ సభ్యులకు,మాజీ ఎంపీటీసీలకు సర్పంచులకు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

